# కేసీఆర్‌తోనే రైతులకు భరోసా

- రాష్ట్ర అటవీ,న్యాయ,దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- పోడు రైతులకు పట్టాల పంపిణీ



సారంగాపూర్ : పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

మామడ/లక్ష్మణచాంద, జూలై 6 : సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే రైతులకు భరోసా ఉంటుందని, పోడు పట్టాల పంపిణీతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని రాష్ట్ర అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా మామడ లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం 3,061 ఎకరాల భూమిని 1,152 మంది గిరిజనులకు కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి పోడు పట్టాలు పంపిణీ చేశారు. గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ పోడు భూముల పట్టాల పంపిణీతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. పోడు భూములకు త్రీఫేజ్ కరెంట్‌తో పాటు గిరివికాస్ పథకం కింద బోర్లు వేయించడం జరుగుతుందన్నారు. తండాలను పంచాయతీలుగా గుర్తించడంతో పాటు అభివృద్ధికి నిధుల కేటాయింపు, గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు వంటివి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతాయన్నారు. అలాగే లక్ష్మణచాంద మండలంలోని చింతల్‌చాందకు చెందిన ముగ్గురికి, బోరిగాంకు చెందిన ఒకరికి పోడు పట్టాను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హన్మగౌడ్, వైస్‌ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి, జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, డీటీడీవో అంబాజీ, ఆర్డీవో స్రవంతి, డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, బీఆర్‌ఎస్ మామడ, లక్ష్మణచాంద మండలాల కన్వీనర్లు చంద్రశేఖర్‌గౌడ్, కృష్ణారెడ్డి, డీఎస్పీ జీవన్‌రెడ్డి, మామడ ఎంపీడీవో రమేశ్, లక్ష్మణచాంద ఎంపీడీవో శేఖర్, తహసీల్దార్ ఆరిఫా, ఎఫ్‌ఆర్వోలు అవినాశ్, పుండలిక్, ఏవో నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

### గిరిజన జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

సారంగాపూర్, జూలై 6 : పోడు భూముల పట్టాలు ఇచ్చి గిరిజన ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్‌లోని మార్కెట్ యార్డులో 734 మంది లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షల ఎకరాల అటవీ భూములను 1.50 లక్షల మంది గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం రవీంద్రనగర్ తండాలో పోడు పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేస్తున్న భూములను పరిశీలించి ఎడ్లనాగలి పట్టి భూమిని దున్నాడు. అలాగే లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన జెట్టి లక్ష్మికి దివ్యాంగుల కోటా కింద మంజూరైన రూ. 50వేల సబ్సిడీ చెక్కును అందజేశారు. యాకర్‌పల్లి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కుమారుడు సిద్ధు బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపిక కావడంతో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డీటీడీవో అంబాజీ, ఆర్డీవో స్రవంతి, రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ నల్లావెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవరావు, వైస్‌ఎంపీపీ పతాని రాధ, అడెల్లి పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అయిటి చందు, సర్పంచ్‌లు సుజాత, సుచరిత, ఎంపీటీసీ పద్మ, ఎంపీడీవో సరోజ, ఏవో రాజశేఖర్‌రెడ్డి, నాయకులు రాంచందర్, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, దేవిశంకర్, నర్సారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# గిరిజనుల కోరిక నెరవేరింది

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్
- 426 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



దస్తురాబాద్ : పోడు రైతులకు పోడు పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేఖా నాయక్

దస్తురాబాద్, జూలై 6 : పోడు భూములకు పట్టాలు ఇవ్వడం ద్వారా ఆదివాసీ, గిరిజ రైతుల చిరకాల కోరిక నెరవేరిందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ లోని రైతు వేదికలో గురువారం 426 మంది లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ఆమె పంపిణీ చేశారు. అలాగే పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. అంతకుముందు గిరిజన మహిళలతో కలిసి ఎమ్మెల్యే నృత్యాలు చేశారు. అలాగే దేవుని గూడెం- రాంపూర్ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యేను పలువురు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శారదాశ్రీనివాస్, ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, ఎంపీటీసీలు మాన్కు, సునీతారాజలింగం, సర్పంచ్‌లు నిమ్మతోట రాజమణిశివయ్య, సుజాతసత్తన్న, నిరోశ, సీదర్ల భూమేశ్, భూక్యా బిల్‌సింగ్, అంజన్న, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంపీవో అనిల్ కుమార్, ఆర్‌ఐలు గంగన్న, పీవీ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్య యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ మండలంలో 382 మందికి పట్టాల పంపిణీ

ఖానాపూర్ రూరల్, జూలై 6 : రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని జేకేనగర్‌లో 382 మంది లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోడు భూములు పట్టాలు కావాలని ఆదివాసీ గిరిజన రైతులు కోరుకుంటున్నారని, సీఎం కేసీఆర్ వారి కోరికను నెరవేర్చారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోహిద్, ఏఎంసీ మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, వైస్‌ఎంపీపీ వాల్‌సింగ్, పీఏసీఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్, డీఆర్‌బీఎస్ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, ఎంపీటీసీ పుప్పాల స్వప్న, సర్పంచ్‌లు గంగారాం, కొడారి గోపాల్, సాగి లక్ష్మణ్‌రావు, నాయకులు ఆకుల వెంకగౌడ్, మాజీ జడ్పీటీసీ రామునాయక్, రాజగంగన్న, పుప్పాల గజేందర్, శ్రీనివాస్, మధు, లవంగాల శివ, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో మల్లేశం, ఎంపీవో చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమాగ్రాభివృద్ధికి చర్యలు

బేల, జూలై 6: గిరిజనుల సమాగ్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బేలలో మండల నాయకులతో కలిసి 783 మంది గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల నాటి పోడు సమస్యను పరిష్కరించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చి ఆక్రమాలకు అడ్డుకట్ట వేసి భూములకు రక్షణ కల్పిస్తే విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రజలు పని చేసే వారినే గుర్తించుకోవాలని మాయ మాటలు చెప్పే వారిని నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గంభీర్‌ఠాక్రే, సతీశ్ పవార్, ప్రమోద్‌రెడ్డి, మస్కే తేజ్‌రావ్, దేవన్న, తన్వీర్‌ఖాన్, జక్కుల మధుకర్, అరుణ్, రోహిదాస్, మెట్టు ప్రహ్లాద్, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీవో మహేందర్ కుమార్, తహసీల్దార్, అధికారులు పాల్గొన్నారు.



రైతులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జోగురామన్న

# గిరి పుత్రుల జీవితాల్లో వెలుగులు



తాంసి: సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, పోడు మహిళా రైతులు

తాంసి, జూలై 6: రాష్ట్రంలో పోడు భూముల పట్టాల పంపిణీకి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టి గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపారని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా తాంసిలో ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డితో కలిసి తలమడుగు 318, తాంసి 12, భీంపూర్ 164 మంది లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు అందజేశారు. సవర్గాం, తాంసి, గోమూత్రి గ్రామాల వారికి దళిత బస్తీ కింద మంజూరైన భూములకు గాను 51 మందికి రూ.66,95,250 చెక్కులు అందజేశారు. అలాగే ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్‌తో కలిసి పోడు పట్టాలు పొందిన గిరిజన రైతులు, నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాథోడ్ రమేశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఎంపీడీవో ఆకుల భూమయ్య, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, జడ్పీటీసీలు తాటిపల్లి రాజు, గోక గణేశ్ రెడ్డి, సర్పంచ్‌లు స్వప్నారత్నప్రకాశ్, కృష్ణ, సదానందం, వెంకన్న, తూర్పుబాయి, యశ్వంత్, జ్యోతి నర్సింగ్, అశోక్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్లు తోట వెంకటేశ్, నాగయ్య, అరుణ్ కుమార్, నాయకులు లింగారెడ్డి, గడుగు గంగన్న, మహేందర్ పాల్గొన్నారు.

### అడవి బిడ్డలను ఆదుకోవడమే కేసీఆర్ ధ్యేయం

గుడిహత్నూర్, జూలై 6 : అడవి బిడ్డలను ఆదుకోవడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ లోని రైతు వేదికలో గుడిహత్నూర్ 272, సిరికొండ 338, ఇచ్చోడ 222 మంది గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాథోడ్ రమేశ్, సర్పంచ్ జాదవ్ సునీత, ఎంపీడీవో సునీత, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు జాదవ్ రమేశ్, కరాడ్ బ్రహ్మానంద్, అధికార ప్రతినిధి కిరణ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
విలేకరులు కావలెను
అర్హతలు :
- పాత్రికేయులుగా పనిచేయాలన్న ఉత్సాహం.
- మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన.
- తెలుగు భాషపై పట్టు ఉండి.. చక్కగా రాయగలగాలి.
- ఇంటర్ ఉత్తీర్ణత సాధించి.. 35 ఏళ్లలోపు ఉండాలి.
- రిపోర్టింగ్‌పై ఆసక్తి ఉన్నవారురాత పరీక్ష, ఆ తర్వాత ఇంటర్వ్యూలకు హాజరుకావాలి.
- బయోడాటాతో రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు తెచ్చుకోగలరు.

నోట్ : గతంలో ఇవే డేట్‌లైన్స్‌కు పరీక్ష రాసిన వారు అనర్హులు.

నిర్మల్‌కు కావలసిన కేంద్రాలు
1. నిర్మల్ కలెక్టరేట్ 2. నిర్మల్ శివాజీ చౌక్ 3. నిర్మల్ రూరల్

ఆదిలాబాద్‌కు కావలసిన కేంద్రాలు
1. ఆదిలాబాద్ టౌన్ 2. తెలంగాణ చౌక్
3. ఉట్నూర్ టౌన్ 4. ఇచ్చోడ రూరల్ 5. సోనాల
6. సాత్నాల 7. తలమడుగు రూరల్

రాతపరీక్ష తేదీ : 10-07-2023 (సోమవారం)
సమయం : ఉదయం 11 గంటలకు..
పరీక్షా స్థలం: వశిష్ట డిగ్రీ కళాశాల, భాగ్యనగర్ కాలనీ, బైంసా రోడ్, నిర్మల్
ఫోన్ నంబర్ : 90593 35060, 94403 83136